www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:49, శనివారం, 09.12. 2023



# కేసీఆర్ కు హిప్ ప్లేస్ మెంట్ సర్జరీ

- హెల్త్ బులెటిన్ విడుదల

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కి సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో వైద్యులు సర్జరీ పూర్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ బులెటిన్‌ను వైద్యులు విడుదల చేశారు. సాయంత్రం 4.30 గంటలకు సర్జరీ కోసం ఆపరేషన్ థియేటర్‌కి కేసీఆర్‌ని తీసుకెళ్లారు. కొద్దిసేపటి క్రితమే కేసీఆర్ సర్జరీ పూర్తయింది. ఎడమ కాలికి తుంటి మార్పిడి చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో కేసీఆర్‌కు 20 మంది వైద్యుల బృందం సర్జరీ చేసింది. సర్జరీ అనంతరం ఆపరేషన్ థియేటర్ నుంచి కేసీఆర్‌ని రూముకి షిఫ్ట్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని.. వైద్యుల పర్యవేక్షణలో కేసీఆర్ ఉంటారని తెలిపారు. కేసీఆర్ 8 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.





# ఆరు గ్యారంటీల్లో నేటి నుంచే 'మహాలక్ష్మి'

## నేటి మధ్యాహ్నం నుంచి మహిళలకు ఫ్రీ ఆర్టీసీ జర్నీ

- అసెంబ్లీ ప్రాంగణంలో ప్రారంభించున్న సీఎం రేవంత్‌రెడ్డి
- వారం పాటు గుర్తింపు కార్డు లేకున్నా ప్రయాణం
- ఆర్టీసీ స్పెషల్‌సాఫ్ట్‌వేర్‌తో గుర్తింపు కార్డులు జారీ

**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'మహాలక్ష్మీ' పథకం విధివిధానాలపై తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జీవో విడుదల చేసింది. వయసుతో సంబంధం లేకుండా మహిళందరూ ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ చేయొచ్చునని అధికారులు తెలిపారు. తెలంగాణ పరిధి వరకు మహిళలతోపాటు బాలికలు, ట్రాన్స్‌జెండర్లు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్ర సరిహద్దు వరకు మహిళలకు ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని.. తెలంగాణ పరిధి దాటి ప్రయాణిస్తే మాత్రం టారిఫ్ ప్రకారం ఛార్జీలు వసూలు చేస్తారని చెప్పారు. రేపట్నుంచి ఈ పథకం అమలులోకి రానుంది.

శనివారం మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీ ఆవరణలో జెండా ఊపి ఈ 'మహాలక్ష్మీ' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో ఆర్టీసీకి తిరిగి చెల్లిస్తుంది. జిల్లాల్లో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో.. భాగ్యనగరంలో సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో బస్సుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణించవచ్చు. ఆధార్ లాంటి ఏదో ఒక ఐడీ కార్డు చూపించి ప్రయాణం చేయవచ్చు. మొదటి వారం రోజులు ఎలాంటి ఐడెంటీ కార్డులు అవసరం లేదన్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. ఆ తర్వాత 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' జారీ కోసం సాఫ్ట్‌వేర్ డెవలప్ చేస్తామన్నారు. 7290 బస్సు సర్వీసుల్లో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చునని.. అవసరమైతే సర్వీసులు పెంచుతామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు.

**ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై మార్గదర్శకాలు..**

- బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ అందరికీ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది.
- తెలంగాణ వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో డిసెంబర్ 9 నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు
- తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లే బస్సులలో అయితే రాష్ట్ర సరిహద్దు వరకు ఉచితం, బార్డర్ నుంచి డెస్టినేషన్ వరకు మాత్రమే టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది
- కిలోమీటర్ల పరిధి విషయంలో ఎలాంటి పరిమితుల్లేవు. తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్ కు

..మిగతా 2 లో



**తెలంగాణ విద్యుత్ రంగంపై సీఎం సమీక్ష**



# ఢిల్లీలో సీఎం రేవంత్ ఫుల్ బిజీ..

- ఎంపీ పదవికి రాజీనామా
- రాష్ట్ర మంత్రిత్వ శాఖలపై చర్చ
- రేపు మంత్రులకు శాఖలు ప్రకటించే అవకాశం?

..మిగతా 2 లో

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇటీవల సీఎంగా ప్రమాణ స్వీకారానికి పార్టీ పెద్దలను ఆహ్వానించేందుకు వెళ్లిన రేవంత్ రెడ్డి, శుక్రవారం మరోసారి ఢిల్లీకి వెళ్లారు. తన ఎంపీ పదవికి సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కు రాజీనామా లేఖను సమర్పించారు. ఏఐసీసీ అగ్రనేతల్లో ఒకరైన మాణిక్యం ఠాకూర్ స్వయంగా రేవంత్ రెడ్డిని స్పీకర్ ఓం బిర్లా వద్దకు తీసుకెళ్లారు. లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా లేఖను స్పీకర్ బిర్లాకు రేవంత్ రెడ్డి ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ హైకమాండ్‌తో రాష్ట్ర రాజకీయాలు, కేబినెట్ అంశాలపై చర్చించడానికి వెళ్లారు. రాష్ట్రంలో సీఎం సహా మొత్తం 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇప్పటికే ప్రమాణం చేసిన మంత్రులకు శాఖ కేటాయింపుతోపాటు కేబినెట్‌లో ఉన్న మంత్రి పదవుల ఖాళీల భర్తీపై చర్చిస్తారని తెలుస్తోంది. ఈ విషయపై అధిష్టానంతో రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుడటంతో

..మిగతా 2 లో





# ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఒవైసీ

## ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అక్బర్

**విశాలభారతి, హైదరాబాద్ :**

తెలంగాణ శాసనసభ నూతన ప్రొటెం స్పీకర్ గా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వ్యవహరించనున్నారు. శనివారం ఉదయం 06:30 గంటలకు ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ తో గవర్నర్ తమిళిసై ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత శాసనసభలో ఎమ్మెల్యేలతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అక్బరుద్దీన్ ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాగా, రేపటి నుంచి 4 రోజుల పాటు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో శాసనసభ తొలి సమావేశాల్లో ఎవరు ప్రొటెం స్పీకర్ గా వ్యవహరిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ను ఎన్నుకునేంత వరకూ ప్రొటెం స్పీకరే బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. సాధారణంగా ఎక్కువ సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎమ్మెల్యేను శాసనసభ ప్రొటెం స్పీకర్ గా నియమిస్తారు.

ప్రస్తుతం అత్యధికంగా 8 సార్లు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ పార్టీకి చెందిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరుసార్లు ఎన్నికై తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అయితే, కాంగ్రెస్ లో ఆరుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఇద్దరూ మంత్రులుగా ఎంపికయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ శుక్రవారం తెల్లవారుజామున బాత్రూంలో జారిపడగా, ఆయన కాలికి గాయమైంది. ఈ క్రమంలో ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించాల్సి ఉందని వైద్యులు తెలిపారు. దీంతో కేసీఆర్ సమావేశాలకు హాజరయ్యే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ గా ఎంపిక చేశారు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ 64, బీఆర్ఎస్ 39, బీజేపీ 8, ఎంఐఎం 7, ఇతరులు 1 సంఖ్యా బలం ఉంది. కాగా, 2018లోనూ ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్, 2014లో జానారెడ్డి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించారు.

### స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్

మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ నూతన స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ పేరును ఖరారు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆయన వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తొలుత దుద్దిళ్ల శ్రీధర్ బాబును స్పీకర్ గా నియమిస్తారని వార్తలు వచ్చాయి. అయితే, ఆయన ఆ పదవి చేపట్టేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో గడ్డం ప్రసాద్ కుమార్ ను స్పీకర్ పదవికి ఎంపిక చేశారు. మెజారిటీ స్పష్టంగా ఉన్నందున స్పీకర్ ఎంపిక లాంఛనప్రాయమే కానుంది. ఏఐసీసీ అధిష్ఠానం అన్ని కోణాల్లో ఆలోచించి దళిత వర్గానికి చెందిన ప్రసాద్‌ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శనివారం సమావేశాల్లో ఆయన్ను స్పీకర్ గా ఎన్నుకోనున్నారు.

# బీఆర్ఎస్ఎల్పీ లీడర్‌గా కేసీఆర్!

- రేపు అధికారికంగా ప్రకటన
- ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ నిర్ణయం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికవనున్నారు. శనివారం ఉదయం తొమ్మిదిగంటలకు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమావేశం కానున్నారు. ఈ సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ సమావేశంలోనే పార్టీ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీలో ను కేసీఆర్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించనున్నారు. మొదట కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండటం లేదన్న వార్తలు వచ్చాయి. కేటీఆర్ , హరీశ్ రావు లేదా కడియం శ్రీహరి ఎల్పీ లీడర్ గా ఎన్నికవుతారని , అసెంబ్లీలో పార్టీని నడిపిస్తారని వార్తలు వచ్చాయి. కానీ అసెంబ్లీలో అధికార పార్టీని దీటుగా అడ్డుకునేందుకు కేసీఆరే బరిలోకి దిగుతారని

..మిగతా 2 లో





# బీఆర్ఎస్ లీడర్లకు బెదిరింపు కాల్స్

- మర్రి రాజశేఖర్ రెడ్డి పేరుతో ..
- నేరేడ్ మెట్, అల్వాల్ పీఎస్ లో కేసు నమోదు

..మిగతా 2 లో

# ప్రమాణస్వీకారానికి మేం పోము

- అసెంబ్లీని బహిష్కరించిన బీజేపీ ఎమ్మెల్యేలు ...
- ప్రొటెం స్పీకర్ గా ఓవైసీ ఎంపికతో నిర్ణయం
- అక్బరుద్దీన్ ఓవైసీ ఖాసీం రజ్వీ వారసుడు ..
- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫైర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీని బహిష్కరిస్తున్నామని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించేందుకు ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఓవైసీ ఎంపికయ్యారు. అయితే ఆయన ఎదుట ప్రమాణం చేయబోమని బీజేపీ చెబుతోంది. ఖాసీం రజ్వీ వారసుడు అక్బరుద్దీన్ ఓవైసీ.. ఆయన ముందు తాను ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనని రాజాసింగ్ ప్రకటించారు. 15 నిమిషాలు సమయం ఇస్తే 100 కోట్ల హిందువులను చంపేస్తానని అన్న వ్యక్తి అక్బరుద్దీన్ అని గుర్తు చేశారు. దేశానికి, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తికి ప్రొటెం స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆరోపించారు. ఇప్పుడు ఎవరు దోస్త్, ఎవరు దుస్మన్ అర్థం అవుతుందా అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎంకి ఇచ్చిన లెక్కనే.. కాంగ్రెస్ కూడా భయపడి తమ చెయ్యిని కూడా ఎంఐఎం చేతికి ఇస్తుందని రాజాసింగ్ తెలిపారు. ఎందరో సీనియర్లు ఉన్న ఆయనే ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఉన్న, బీఆర్ఎస్ ఉన్న, టీడీపీ ఉన్న రేపు బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వాళ్ళు కాళ్లు మొక్కి నెత్తి మీద కూర్చోడానికి ప్రయత్నిస్తారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ఎస్ మనిషి, టిల్లు అని అన్న వ్యక్తి అక్బరుద్దీన్ అని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కూడా ఎంఐఎందే రాజ్యం నడుస్తుందని రాజాసింగ్ విమర్శించారు. రాజాసింగ్ 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆయన ప్రొటెమ్ స్పీకర్ వద్ద ప్రమాణ స్వీకారం చేయలేదు. అప్పట్లో ప్రొటెమ్ స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ వ్యవహరించగా దేశం, ధర్మం పట్ల గౌరవం లేని పార్టీకి ఇచ్చారని ఆరోపించారు.

దీంతో ముంతాజ్ ఖాన్ సమక్షంలో కాకుండా పూర్తి స్థాయి స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాతే స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. శనివారమే స్పీకర్ ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీకి

..మిగతా 2 లో

# ఢిల్లీలో సీఎం రేవంత్ ఫుల్ బిజీ..

మొదటిపేజీ తరువాయి

రాత్రిలోగా కేబినెట్ ఇతర మంత్రుల పేర్లు ఖరారు చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం కానున్నారని సమాచారం.

**నా గుండెల్లో మీ స్థానం శాశ్వతం..**

- **మల్కాజ్ గిరికి ఎప్పటికీ రుణపడి ఉంటా**
- **పార్లమెంట్ప్రజలకు సీఎం బహిరంగ లేఖ**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం.. ప్రశ్నించే గొంతుకకు ప్రాణం పోసిన గడ్డ మల్కాజ్ గిరి అని లేఖలో పేర్కొన్నారు. కొడంగల్ లో రాజ్యం ఆదేశాలతో పోలీసు లాఠీలు నా ఇంటిపై పడి, నన్ను నిర్బంధించి, నడి రాత్రి ప్రజాస్వామ్యాన్ని నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన సందర్భాన్ని చూసి మల్కాజ్ గిరి చలించిందన్నారు. ఆరు నెలలు తిరగక ముందే, కేవలం 14 రోజుల వ్యవధిలో నన్ను తమ గుండెల్లో పెట్టుకుంది. ప్రశ్నించే గొంతు కోసం తెలంగాణ మొత్తానికి రక్షణగా నిలబెట్టింది. ఈ రోజు మీ రేవంతన్న సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై జెండా ఎగురేసిందంటే దానికి పునాదులు పడింది మల్కాజ్ గిరిలోనే.. అని లేఖలో పేర్కొన్నారు. నా రాజకీయ ప్రస్థానంలో కొడంగల్ కు ఎంతటి ప్రాధాన్యత ఉందో.. మల్కాజ్ గిరికి అంతే ప్రాధాన్యత ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. నన్ను దేశానికి పరిచయం చేసిన ఘనత మల్కాజ్ గిరి ప్రజలదేనన్నారు. ఐదేండ్లు మీరు ఆశించిన ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేశాను.. విస్తృత బాధ్యతల నేపథ్యంలో వ్యక్తిగతంగా కొన్ని సార్లు అనుకున్నంత సమయం ఇవ్వలేకపోయి ఉండొచ్చు.. తల్లి తన బిడ్డను దేశ రక్షణ కోసం పంపినట్లు నన్ను మీరు తెలంగాణ రక్షణ కోసం గెలిపించి పంపారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇన్నాళ్లు ఆ బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తించానని భావిస్తున్నాను.. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు. ఐదేళ్లే కాదు ఇక మీతో నా అనుబంధం.. నా గుండెల్లో మీ స్థానం శాశ్వతం. మల్కాజ్ గిరికి ఎప్పటికీ రుణపడి ఉంటా. నాడు మీరు పోసిన ఊపిరి నా చివరి శ్వాస వరకు తెలంగాణ ఉజ్వల భవిత కోసం తపిస్తూనే ఉంటుందని లేఖలో తెలిపారు.

# బీఆర్ఎస్ఎల్పీ లీడర్‌గా కేసీఆర్!

మొదటిపేజీ తరువాయి

పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కేసీఆరే ఉండాలనుకుంటున్న ఎమ్మెల్యేలు**

ఆయన హాజరు కాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కేసీఆర్ నే తమ నేతగా ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేసీఆర్ నేతృత్వంలోనే ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. రెండు నెలల వరకూ.. అసెంబ్లీలో సమావేశాలు జరిగితే.. ఉపనేతలుగా ఎన్నికయ్యే వారు బాధ్యతలు నిర్వహిస్తారు. అధికారికంగా ప్రతిపక్ష నేతగా మాత్రం కేసీఆరే ఉంటారు.

**కేటీఆర్ వర్కింగ్ ప్రతిపక్ష నేత !**

కేసీఆర్ ఇక పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలని అనుకున్నారని.. కేటీఆర్ కు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు ఇవ్వాలనుకుంటున్నారని రెండు రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రతీకార రాజకీయాలకు పాల్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ ఉండటమే మంచిదన్న వాదన ను కొంతమంది సీనియర్ నేతలు వినిపించినట్లుగా చెబుతున్నారు. కేసీఆర్ కూడా.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎలాగూ.. జాతీయ రాజకీయాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నందున... అప్పుడే ఎమ్మెల్యే పదవికి.. ప్రతిపక్ష నేత పదవికి కూడా రాజీనామా చేయవచ్చునని.. ఇప్పటికైతే తానే ఉండటం మంచిదని ఆయన నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. పార్టీ బలోపేతం కోసం టైమ్ కేటాయించే అవకాశం ప్రస్తుతానికి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదు. ఆయన రెండు నెలల పాటు ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లోనూ పాల్గొనే అవకాశం లేదు. పదేళ్లుగా అవిశ్రాంతంగా కష్టపడినందున.. మరో రెండు నెలల పాటు ఆయనను విశ్రాంతిగా ఉండనివ్వాలని కుటుంబసభ్యులు కూడా భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. విశ్రాంతిలో ఉన్నా.. పార్లమెంట్ ఎన్నికల కోసం ఆయన వ్యూహాలు సిద్ధం చేసే అవకాశం ఉంది. గతంలో ప్రభుత్వ బాధ్యతల కారణంగా పార్టీపై పెద్దగా దృష్టి పెట్టే పరిస్థితి ఉండేది కాదు. ఈ సారి పూర్తిగా పార్టీపైనే దృష్టి కేంద్రీకరించనున్నారు.

# బీఆర్ఎస్ లీడర్లకు బెదిరింపు కాల్స్

**విశాలభారతి,హైదరాబాద్:**

మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు, కార్పొరేటర్లకు గత రెండు రోజులుగా బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. అయితే సొంత పార్టీ నేత ఫోన్ నెంబర్ నుంచే బెదిరింపు కాల్స్ రావడంతో స్థానిక నేతలు ఆశ్చర్యపోతున్నారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫోన్ నెంబర్ తో కాల్స్ వస్తుండటంతో ఆ పార్టీకి చెందిన నేతలు ఆందోళన చెందుతున్నారు. అయితే టెక్నాలజీ ఉపయోగించి ఎమ్మెల్యే పేరుతో తమకు బెదిరింపు కాల్స్ చేస్తున్నారని బాధితులు మల్కాజిగిరి, నేరెడ్మెట్, అల్వాల్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.

రెండు రోజులుగా బెదిరింపు కాల్స్ వచ్చిన వారిలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, నేరెడ్మెట్ కార్పొరేటర్ భర్త ఉపేందర్ రెడ్డి, గౌతమ్ నగర్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఇతర బీఆర్ఎస్ నేతలు ఉన్నారని తమ ఫిర్యాదులలో గులాబీ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన మైనంపల్లి హన్మంతరావు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. దాంతో ఆయన అనుచరులే ఈ బెదిరింపు కాల్స్ చేసి తమ అంతు చూస్తామని బెదిరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి, నేరెడ్మెట్ పోలీస్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**రాచకొండ సీపీకి మల్కాజిగిరి ఎమ్మెల్యే ఫిర్యాదు**

మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులను, కార్పొరేటర్లకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రాజశేఖర్ రెడ్డి రాచకొండ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ కు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆరు గ్యారంటీల్లో నేటి నుంచే 'మహాలక్ష్మి'

మొదటిపేజీ తరువాయి

కూడా ఉచిత ప్రయాణం

- హైదరాబాద్ లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.
- స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి
- ప్రయాణించే ప్రతి మహిళకు జీరో టికెట్ మంజూరు చేయనుంది ఆర్టీసీ.

శనివారం నుంచి ఆర్టీసీలో బాలికలు, మహిళలు, థర్డ్ జెండర్స్ కు ఉచిత ప్రయాణం కల్పించాలని ఇప్పటికే ఆర్టీసీ సిబ్బంది ఆదేశాలు ఇచ్చినట్లు టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి ఓ సాఫ్ట్ వేర్ డెవలప్ చేసి స్మార్ట్ కార్డులు అందించనున్నారు. తొలి వారం రోజులపాటు ఎలాంటి స్మార్ట్ కార్డు లేకుండా ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు.

**తెలంగాణ విద్యుత్ రంగంపై సీఎం సమీక్ష**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

విద్యుత్ రంగంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, విద్యుత్‌శాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్థల స్థితిగతులు, డిమాండ్, కొనుగోళ్లు, బకాయిలు తదితర అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. విద్యుత్ రంగంపై ఆ శాఖ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం రెండు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సదుపాయం, రూ.10 లక్షల విలువైన ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసే అంశాలపై అధికారులతో సమావేశం కానున్నారు. సీఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం అనంతరం గురువారం నిర్వహించిన మంత్రివర్గ తొలి సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ పనితీరుపై వాడీవేడి చర్చ జరిగింది. విద్యుత్ రంగంలో ఏం జరిగిందో తెలుపుతూ సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఆ శాఖలో వాస్తవాలను వెల్లడించకుండా చాలాకాలంగా దాచిపెట్టడాన్ని తప్పుపడుతూ.. ఆ శాఖ ఉన్నతాధికారిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విద్యుత్ సంక్షోభం తెచ్చేలా కుట్ర జరిగిందని రేవంత్ అభిప్రాయపడినట్లు సమాచారం. విద్యుత్ సంస్థలకు ఇప్పటివరకు రూ.85 వేల కోట్ల అప్పులున్నట్లు సీఎంకు అధికారులు చెప్పారని తెలుస్తోంది.

# ప్రమాణస్వీకారానికి మేం పోము

మొదటిపేజీ తరువాయి

చెందిన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్నుకోనున్నారు. ఆయన ఎన్నికలయిన తర్వాత బీజేపీ సభ్యులు ఆయన సమక్షంలో ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది చోట్ల విజయం సాధించింది. రాజాసింగ్ మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. మిగిలిన వాళ్లు అందరిలో ఒకరిద్దరు తప్ప అందరూ కొత్త వారే. నిర్మల్ మహేశ్వర్ రెడ్డి గతంలో పీఆర్పీ తరపున గెలిచారు.. ఇప్పుడు బీజేపీ తరపున గెలిచారు. మిగిలిన ఎమ్మెల్యేలు కొత్తవారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా రాజాసింగ్ ఉంటారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజాసింగ్ వివాదాస్పద నేత. ఆయనపై గతంలో బీజేపీ హైకమాండ్ సస్పెన్షన్ వేటు వేసింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్ ఖరారు చేసిన రోజే తొలగించింది. ఆయన మళ్లీ గెలిచారు. ఆయనకు పదవి ఇస్తారో లేదో స్పష్టత లేదు కానీ.. ఆయనే బీజేపీ తరపున విధాన నిర్ణయాలు ప్రకటిస్తున్నారు.

# నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి

**అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**




**మహబూబాబాద్, విశాలభారతి:** ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వలన వేసిన పంటలు ఊటబట్టి పోయినవి. రెండోసారి వేసిన పత్తి మొక్కజొన్న పూత కాత దశలో వర్షాలు లేక వర్షాధారం మీద ఆధారపడిన పంటలు పూర్తిగా దెబ్బతినిపోయినవి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. కొన్ని పంటలు పూర్తిగా దిగుబడి తగ్గిపోయి పెట్టుబడులు కూడా రాని స్థితి ఏర్పడింది. మిర్చి తోటలకు వేరు కుళ్ళు గుబ్బ తెగుళ్లతో కొన్ని తోటలు పూర్తిగా దెబ్బతినిపోయినవి, రైతులు శ్రమచేసి పెట్టుబడులు పెట్టి పంటలు పడుతాయని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చిందని పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చేది ఎట్లాగని మా బ్రతుకు దెరువు ప్రశ్నార్థకంగా మారిందని, ఆవేదన చెందుతున్న రైతుల పంటలను ఈరోజు బయ్యారం మండలం లో అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రతినిధి బృందం పంటలను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతుల కష్టాలను. కన్నీళ్లను అర్థం చేసుకొని నష్టపోయిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి. రైతాంగానికి తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ. మొక్కజొన్నకు ఎకరానికి 30 వేలు. పత్తికిఎకరానికి 30 వేలు. మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు. గత మూడు రోజులుగా కురుస్తున్న నిశాంత్ తుఫాను వల్ల నష్టపోయిన వరి పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని. పంట రుణాల్ని మొత్తాన్ని మాఫీ చేయాలని రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుంది. లేనియెడల రైతాంగ సమస్యలు పరిష్కరించేంతవరకు రైతాంగం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో అఖిల భారత రైతుకు లి సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, అధ్యక్షులు పున్నెం బిక్షమన్న, చింత వెంకన్న, రామచంద్రుల మురళి, బానోతు హోలీ, అవురే నారాయణ, చందు వీరన్న, పులియా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా సీతక్కను నియమించాలి

- **చేయని పక్షంలోపోస్టల్ ఉద్యమం చేస్తాం**
- **సీఎం పదవికి అడ్వకేట్ సీతక్క అర్హురాలు**
- **తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అవులూరి సత్యనారాయణ డిమాండ్.**



**భద్రాచలం,విశాల భారతి:** తెలంగాణ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ గెలిచిన నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో షెడ్యూల్ ట్రైబ్ అయినా సీనియర్ నేత ములుగు ఎమ్మెల్యే సీతక్క ను ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ మరో తప్పిదం చేసిందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అవులూరి సత్యనారాయణ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన నాటినుండి ఉన్నత పదవులు అగ్రవర్ణాల చేతుల్లోనే ఉంటున్నాయని దానివలన రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా కిందిస్థాయి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కులాలు నష్టపోతున్నాయని ఆయన తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా ఉన్నత పదవులు అయినా ముఖ్యమంత్రి పదవిని ఆధిపత్య కులాలకే కట్టబెట్టారని దానివలన అపారమైన నష్టం జరిగిందని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎస్సీ ఎస్టీలు ప్రాణాలు కోల్పోయారని ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక త్యాగాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఉన్నత పదవులు అగ్రవర్ణాల చేతుల్లోనే ఉండటం వలన త్యాగాలు తప్ప జీవితాలు మారలేదని ఆయన అన్నారు. తెలంగాణ లో ముఖ్యమంత్రి పదవి ఇస్తానని కెసిఆర్ మోసం చేశాడని అందుకే ఓటమి పాలయ్యారని అదే తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయటం సమంజసం కాదని కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ కూడా పట్టుదని ఆయన అన్నారు సోనియా గాంధీ పునరాలోచించి షెడ్యూల్ ట్రైబ్ అయినా సీతక్క ను ముఖ్యమంత్రి పదవి ఇచ్చి సత్కరించి తెలంగాణ గర్వించే లాగా కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకునేలా చేయాలని ఆయన అన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ కూడా అగ్రవర్ణాల పార్టీ అని తేటతెల్లం అవుద్దని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీలను విస్మరించిన పార్టీగా చెరగని మచ్చగా మిగిలిపోద్దని ఆయన తెలిపారు. సీతక్కను సీఎం చేయకపోతే పోస్టల్ ఉద్యమం తెలంగాణ ప్రాంతంలోఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడతామని ఆయన హెచ్చరించారు .



# మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**మహబూబాబాద్, విశాల భారతి:** హైదరాబాదులో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ మరియు బయ్యారం పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లను మర్యాదపూర్వంగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ వేరుపల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు నాగరాజు, షేక్ బాబా గుగులోత్ మంగిలల్ నాయక్, భూక్యా రవి నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల అఖిల్ వేమిశెట్టి రాజేందర్, పాల్గొన్నారు.




# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక కృషి

- **సి.ఎం. గ్రీవెన్సు దరఖాస్తులకు ప్రత్యేక సెల్**
- **జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజావాణి అర్జీలపై పరిష్కారాలు ఎక్కువ జరగాలని ఆదిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాల పై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రి గ్రీవెన్సు నుండి వచ్చే దరఖాస్తులకు కలెక్టరేట్ లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సెల్ ఆదనపు కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో కూడా ప్రజావాణి లో మండల స్థాయి అధికారులు తప్పక పాల్గొనాలని అర్జీదారులు, అధికారులు వెబెక్స్ స్క్రీన్ లో కనపడాలని అన్నారు. త్వరలో జి.పి. స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమం చేపట్టుటకు సి.ఈ.ఓ, డి.పి.ఓ లకు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు ఆయా మండలంలో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను గూగుల్ షీట్ లో పంపాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలకు రసీదులు అందచేయాలని , మండలాలకు సంబంధించిన అర్జీలను వెంటనే అప్ లోడ్ చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్.పి. సి.ఈ. ఓ సురేష్, పి.డి. కిరణ్ కుమార్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, జి.ఎం. పరిశ్రమలు తిరుపతయ్య, డి.సి.ఓ మోహన్ బాబు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చండిక అమ్మవారికి బంగారు పుస్తెలు సమర్పణ

**పాలకుర్తి, విశాల భారతి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం చండిక అమ్మవారికి సుమారు 14 గ్రాముల బంగారు పుస్తెలను ఆలయ ఉప ప్రధానార్చకులు దేవగిరి లక్ష్మన్న కుటుంబ సభ్యులు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శ్రీ చండీ అమ్మవారికి సమర్పించిన బంగారు పుస్తెలు విలువ సుమారు రూ.82,000 రూపాయలు ఉంటుందని ఆలయ ఈవో తెలిపారు. శ్రీసూక్త విధానేనా పూజ చేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ సంతోషిమాత దేవాలయంలో

# ఘనంగా కార్తీక మాస పూజలు


**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కార్తీక మాసం చివరి శుక్రవారం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే అమ్మవారికి పంచామృత అభిషేకములు నిర్వహించిభక్తులు సమర్పించిన నూతన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరింపజేసి అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. సామూహికంగా భక్తుల చేత శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతాన్ని నిర్వహించి అమ్మవారి వ్రత నియమాన్ని భక్తులకు తెలియజేశారు. మహిళలు అమ్మవారికి వడి బియ్యం పోయటంతో పాటు తమ కోరికలు నెరవేరాలని కోరుతూ టెంకాయలు, రవిక ముడుపులు సమర్పించారు. ఒకరికి ఒకరు మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. 21 రకముల హారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహమును ఊయాలలో ఉంచి పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 10వ తేదీన ఆత్మకూరు(ఎస్) మండలం పాత సూర్యాపేట స్టేజి వద్దగల శ్రీ సంతోషి రూపా దేవి ఫల వృక్షేత్రం లో కార్తీకమాస వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో తులసి, మారేడు ఎలక పత్రి, సంతోషి మాతా పూజలతో పాటు శివ లింగాకృతిలో దీపోత్సవం,శ్రీ గంగానది దిపోత్సవం, పార్థివలింగాభిషేకం 108 శివలింగములతో రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌరాణిక శిరోమణి, బ్రహ్మశ్రీ వంగల సోమయాజులు శృంగేరి పౌరాణికులు హనుమకొండ వారిచే ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ కొత్త మల్లికార్జున్, బ్రాహ్మణపల్లి బ్రహయ్య, పాలవరపు రామమూర్తి,పబ్బా ప్రకాష్,సోమా శ్రీశైలం, బెలిదే అశోక్,దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు, తాళ్ళపల్లి రామయ్య, బ్రాహ్మాండ్ల పల్లి దేవిదత్తు, గోపారపు రాజు,దేవాలయ అర్చకులు భట్టరం వంశి క్రిష్ణశర్మ,దరురి కృష్ణమాచార్యులు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కాన్సిట్రేటర్ మిషన్ ఏర్పాటు

**ప్రజలకు అందుబాటులో ఆక్సిజన్ కాన్సిట్రేటర్ మిషన్**

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆక్సిజన్ కాన్సిట్రేటర్ మిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండెబోయిన సైదులు మాట్లాడుతూ ఐబీఎన్ అనే సంస్థ సహకారంతో కాన్సిట్రేటర్ మిషన్ ఏర్పాటు చేశామని అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలు ఎక్కువగా కృత్రిమ ఆక్సిజన్ లు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారని అందుకే వారికి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. అనారోగ్యంతో ఉండి ఆక్సిజన్ అవసరం ఉన్నవారు ఎలాంటి రుసుము లేకుండా మిషన్ ని వాడుకుని తిరిగి సంస్థకు ఇవ్వాలని అలాగే రోటరీ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు కుట్టుమిషన్లు గానీ చదువుకునే మహిళలకు సైకిల్స్ ఇంకా ఎన్నో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మందడి జనార్ధన్ రెడ్డి, కోశాధికారి ఎడ్ల శ్రీశైలం సహాయ కార్యదర్శులు జంగిలి సైదులు, కమ్మాలపెల్లి సత్యనారాయణ, గాలి యాదగిరి రాజు నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చావా శివరామకృష్ణను కలసి అభినందనలు తెలిపిన

# తిరుమలాయపాలెం మండల నాయకులు

**తిరుమలయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోనే జల్లిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోట్ల కిరణ్, రేఖ ముత్తయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




## కురవి వీరభద్ర స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు

**మహబూబాబాద్, విశాల భారతి:** వీరభద్ర స్వామి దేవస్థానం కురవి మహబూబాబాద్ జిల్లా కార్తీక మాస ప్రత్యేక పూజ మరియు లక్ష బిల్వర్చన తేదీ 11 122023 సోమవారం రోజున శ్రీ పొన్నాల సందీప్ వింధ్యారాణి కుటుంబ సభ్యులు సుభాష్ ఉమారాణి హైదరాబాదు వాస్తవ్యుల చె వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల ద్వారా మహా వైభవంగా నిర్వహించబడును కావున భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# కమ్యూనిస్టులకు గెలుపు, ఓటములు సహజం

- ఓడిన, గెలిచిన ప్రజాపక్షమే
- ప్రజా ఉద్యమాలను పదును పెడతాం
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి




**కోదాడ, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషించుకొని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్యూనిస్టులు గెలిచిన, ఓడిన ప్రజాపక్షమే ఉంటారన్నారు సీట్లు ముఖ్యం కాదన్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రజా పునాది కలిగిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీలు విచ్చలవిడిగా మద్యం, డబ్బు వెదజల్లి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలిచారని అన్నారు. రెండు నియోజకవర్గాలలో రూపాయయి పంచకుండా ప్రజల ఓట్లను పొందిన ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చిన ఫలితాలను విశ్లేషించుకుని భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా దెబ్బతిన్నపత్తి,వరి పంటలనుప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి, పత్తి పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మా పార్టీగా సంపూర్ణమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగనుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ బసవయ్య, సిపిఎం సీనియర్ నాయకులు రాపోలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ మంత్రిగా ప్రమాణస్వీకారంతో మండలంలో సంబరాలు

**నడిగూడెం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో హుజూర్నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ లు సంబరాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును మార్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉన్నదని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తారని తెలిపారు.తొలి రోజు రెండు గ్యారెంటీ లపై సంతకం చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగురాలికి ఉద్యోగం కల్పించడం కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమైందన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం పట్ల సంబరాల జరుపుకుంటున్నారన్నారని మండల ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అందరూ ఉత్తమ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ల నాయకత్వంలో హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో ముందు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అన్నీ రైళ్లను ఆపాలి : బర్రె జహంగీర్

- నాందేడ్ , పద్మావతి, చార్మినార్ ఎక్స్ప్రెస్, లాంటి రైల్ లను ఆపేందుకు చర్యలు తీసుకోవాలి

**భువనగిరి, విశాల భారతి:** దక్షణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే యూజర్స్ ( డి ఆర్ యు సి సి ఓ) 169 సభ్యులతో శుక్రవారం హైదరాబాద్ నగరంలోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో జరిగిన సమావేశ మందిరంలో సికింద్రాబాద్ డివిజన్లోని డివిజనల్ రైల్వే మేనేజర్ ని కలిసి భువనగిరి రైల్వేస్టేషన్ మీదుగా ప్రయాణించే ప్యాసింజర్ సర్వీసుల మెరుగుదలకు సంబంధించిన పలు అంశాలపై భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని సమావేశంలో చర్చించారు. భువనగిరి నుండి హైదరాబాద్ ప్రయాణీకుల ఇబ్బందుల మేరకు రోజువారి ప్రయాణీకుల సమస్యలు తెలియచేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. భువనగిరి రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆపటం వల్ల భువనగిరి ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే భువనగిరి నుండి సికింద్రాబాద్ తిరుగుప్రయాణం ప్రకారం భువనగిరి లో నాందేడ్ ఎక్స్ప్రెస్, చార్మినార్ ఎక్స్ప్రెస్, పద్మావతి ఎక్స్ప్రెస్ తతిదార ఎక్స్ప్రెస్ రైళ్లు అన్నట్లైతే ప్రయాణీకుల సమస్య తీరుతుందని వినతిపత్రం ద్వార కోరటంతో, రైల్వే ప్రయాణికుల భద్రత, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సికింద్రాబాద్ డివిజన్ అభివృద్ధి, రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సికింద్రాబాద్ డిఆర్ఎమ్ భరతీష్ కుమార్ జైన్,ఇంకా రైల్వేఉన్నతఅధికారులు భువనిగిరి ప్రజలకి త్రిబెల్ లైన్ ఘట్కేసర్ నుండి ఖాజీపేట వరకు మంజూరైంది, త్వరలోనే ఎంఎంటీఎస్యాదాద్రి వరకు స్టార్ట్ చేస్తామని,సీనియర్ సిటిజన్ కు ఇబ్బందులు లేకుండా లిఫ్ట్,ఫుట్ ఫాత్ ఏర్పాటు చేయాలని కోరగా ఢిఆర్ఎమ్ కచ్చితంగా సభ్యులు సూచన మేరకు ప్రతిపాధానులు సిద్ధంచేసి మంజూరు చేస్తామని చెప్పారు ఢిఆర్వో సిసిఓ మెంబెర్స్ రైల్వే కమ్యూటర్స్ నుండి శివప్రసాద్, డి ఆర్ యు సి సి ఓ సభ్యులు ,రైల్వే ఉన్నంతధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తులు



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి :** 2024 25 విద్యా సంవత్సరంలో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పాఠశాలలో చదివిన బాల, బాలికలకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నేవీ అకాడమీ లలో చేరువిధంగా శిక్షణ ఇస్తారని చెప్పారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లలో ఇంగ్లీష్ మీడియం మరియు సిబిఎస్ సిలబస్ నందు 6వ తరగతి, 9వ తరగతిలో చేరు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జనవరి 21, 2024 ఆదివారం నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు.

సైనిక స్కూల్ విజయనగరం జిల్లా (ఆంధ్రప్రదేశ్ ) నందు ఆరవ తరగతిలో చేరబోవు విద్యార్థులకు తేదీ 313 2024 నాటికి 1012 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని,ఖాళీలను అనుసరించి సీట్లు కేటాయిస్తారని ఆమె తెలిపారు. 9వ తరగతిలో చేరు బాల బాలికలు, 31032024 నాటికి 1315 సంవత్సరాలలోపు వయసు కలిగి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ఈ ప్రవేశ పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులు 650 రూపాయలు, ఎస్సీ /ఎస్టీ విద్యార్థులు 500 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. దరఖాస్తులు మరియు ఫీజు ఆన్లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ 16122023 అని తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన సమాచారం కొరకు https://exams.nta.ac.in/AISSEE/ వెబ్సైట్ ను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్**



**అశ్వాపురం, విశాల భారతి :** కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనీ సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు అశ్వాపురం మండలం సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడారు. మండలంలో గత మూడు రోజులుగా అకాల వర్షాలు కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు మొత్తం తడిసిపోయాయి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటివరకు ఏ అధికారి కూడా ఆ కేంద్రాలను సందర్శించకపోవడం వల్ల కేంద్రాల్లో ఆరబోసిన వడ్లు వందల సంఖ్యలో బస్తాలు తడిచిపోయాయి అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అశ్వాపురం మండలంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిచిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, ప్రజా ప్రతినిధులు సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాలని లేని పక్షాన, కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పద్ధతిలో, అశ్వాపురం మండలంలో ఉన్న రైతులందరినీ కలుపుకొని ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడిస్తామని అధికారులను హెచ్చరించారు.

## ఇసుక బకాసురులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్*
- కాంగ్రెస్ పార్టీ దేవరుప్పల మండల అధ్యక్షుడు



**దేవరుప్పుల, విశాల భారతి:** మండలకేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ సమీపంలో ఉన్న వాగు నుండి దాదా సాహెబ్ కాలనీ వాసులు అక్రమంగా పగలు రాత్రి తేడా లేకుండా పదుల సంఖ్యలో ఇసుకను ట్రాక్టర్లతో ఇతర మండలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఈ రోజు వాగు ఒడ్డుకు ఇసుకను తరలిస్తున్న దారికి అడ్డంగా కందకం తీసి ట్రాక్టర్లు పోకుండా చేసిన దేవరుప్పుల మండలఅడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి దేవరుప్పుల వాగు నుండి దాదా సాహెబ్ కాలనీకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు అక్రమంగా ఇసుకను పగలురాత్రి తేడా లేకుండా ఇతర మండలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని..దాదా సాహెబ్ కాలనీకి చెందిన యాభై కుటుంబాలు కేవలం ఇసుక మాఫియాకు అలవాటుపడి జీవిస్తున్నాయని అన్నారు.పగలురాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తూ,గ్రామాలకు చెందిన పాలకులకు కమీషన్లు ఇస్తూ ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.కానీ ఇక నుంచి ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని ఇసుక ట్రాక్టర్లను పట్టించామని అన్నారు.అందులో భాగంగానే ఈ రోజు ఇసుకను తరలించకుండా వాగు ఒడ్డుకు ఇసుకను తరలించే దారిని పూర్తిగా ట్రాక్టర్లు వాగులోకి వెళ్లకుండా కందకం తీయిస్తున్నామని..మళ్ళీ కందకాలను మూసివేసి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.ఇంతకుముందు కూడా అధికారులు,పాలకులు దారికి కందకాలను తీసిన వాళ్ళ పద్ధతులను మార్చుకోలేదని మండిపడ్డారు



## డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**మహబూబాబాద్ విశాల భారతి:** హైదరాబాదులో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ను మర్యాదపూర్వంగ కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ సుధాకర్ నాయక్, బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్, లూనావత్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## కోదాడ కళాకారుడికి నంది పురస్కారం

**కళాకారుడు తిరుప్ ఏర్పులకి నంది పురస్కారం**

**కోదాడ, విశాల భారతి:** కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారుడు, లఘు చిత్ర డైరెక్టర్ తిరుప్ ఏర్పుల ప్రతిష్టాత్మకమైన నంది అవార్డు పురస్కారం దక్కింది. గత మూడు సంవత్సరాల నుండి సమాజాన్ని చైతన్య పరిచే విధంగా సందేశాత్మక లఘుచిత్రాలు నిర్మిస్తూ ఎంతో మంది కళాకారులను ప్రోత్సహిస్తూ కళా రంగానికి అతను చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నంది అవార్డు పురస్కారపత్రం, జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి అవార్డు వచ్చిన సందర్భంగా కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ నాయుడు, కోదాడ పట్టణ అధ్యక్షులు తిరుమలగిరి రాధాకృష్ణ, పలువురు సినీ ప్రముఖులు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.


## బాధితుడ్ని పరామర్శించిన మేడి హరికృష్ణ




**నల్లగొండ, విశాలభారతి:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంకు చెందిన యువకుడు ఒర్సు శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ పట్టణంలోని ఓ ప్రైవేటు హస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం ఆయనను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కలిగించారు.

## కంటోన్మెంట్ పరిధిలో ఎన్ఓసి తప్పనిసరి

- మధుకర్ నాయక్
- లిక్కర్ కు చెక్ పెట్టిన కంటోన్మెంట్ బోర్డు


SECUNDERABAD CANTONMENT BOARD
SARDAR PATEL ROAD, COURT COMPOUND, SECUNDERABAD 500003

No.SCB/Health Branch/ 2-45    Date: 05 -12-2023.

To
Ujjaini Wines Rep by S Shiva Kumar S/o Arjun Kumar,
Open Plot in Sy.No. 111, Abutting to Brig Syed Road,
Thokatta Village, Bowenpally,Secunderabad.

SHOW CAUSE NOTICE

WHEREAS, Ujjaini Wines in Premises / building No. Open Plot in Sy.No. 111, Abutting to Brig Syed Road, Thokatta Village, Bowenpally is unauthorized /illegally running a Wine Shop by blatantly violating the Rules of Cantonments Act 2006 and;

WHEREAS, under Sec. 277 (1) "no person of any of the classes, (a)....... (j) vendors of spirituous liquor......; ---- shall carry on his trade, calling or occupation in any part of a cantonment unless he has applied for and obtained a license in this behalf from the Board" and ;

Whereas the business running near the school causing nuisance to the school children and also causing traffic congestion and thus hindrance to the free flow of traffic.

Whereas, sufficient notices have been served upon the persons residing in the Cantonment including Ujjaini Wines by way of public notice / announcements for applying for trade license or closing down the unauthorized/unhygienic business, and;

Whereas the business of running the said shop Ujjaini Wines in the premises is totally illegal and un-authorized

Therefore, you are directed to show cause why your trade premises should not be seized for violating the provisions of Section 278 of Cantonments Act, 2006. Your reply should reach this office within 3 days from the date of receipt of this notice.

This is without prejudice.

(Madhukar Naik D)
Chief Executive Officer
Secunderabad Cantonment Board

**సికింద్రాబాద్,విశాలభారతి:** బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ బార్లు, వైన్ షాపులకు అనుమతులు మంజూరు చేసిన విషయం విధితమే. ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న కంటోన్మెంట్ 1924 ప్రకారం అనుమతులు పొందాలి, కానీ స్థానిక ప్రజల్లో చైతన్యం రావడం తద్వారా 1924 చట్టాన్ని పార్లమెంట్ లో సవరిస్తూ 2006 చట్టాన్ని తెర మీదికి తీసుకొస్తూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న గృహ నిర్మాణ సముదాయలే కాకుండా, వ్యాపార సముదాయాలు ఇతర త్రవాటికి ఎన్ఓసి తప్పనిసరి అంటూ రక్షణ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బోర్డు పరిధిలో ఇలాంటి నిర్మాణాలు చేపట్టిన ఆర్మీ అధికారులకు సంబంధించిన ఎస్ ఇ ఎం ఓ, డి ఈ ఓ, ఎయిర్పోర్ట్ ఎన్ఓసి , రెవెన్యూ ఎన్ఓసి వీరి నుండి అనుమతులు ఉన్నప్పుడే భవన లేదా, వ్యాపార సముదాయాల నిర్మాణాలకు అనుమతి ఉంది ముఖ్యంగా దీపావళి పర్వ దినోత్సవం జరుపుకోవాలని టపాసులు ఎంత ముఖ్యమో వాటిని విక్రయించడానికి నిర్వాహకులు బోర్డు నుండి అనుమతులు తీసుకునే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఓ వైన్ షాప్ నిర్వాహకులు బోర్డు నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే బోర్డు పరిధిలోని ఆరోవార్డు సెంటర్ పాయింట్ చౌరస్తాలో రహదారికి ఆనుకుని ఉన్న 1200 గజాల విస్తీర్ణస్థలంలో అనుమతులు లేకుండా కంటైనర్ తో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీనికి తోడు 40 అడుగుల మేర విస్తీర్ణంలో ఉన్న ప్రధాన నాలా ప్రవహించడం, దాన్ని ఆనుకునే ఈ వైన్ షాపు రన్ చేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. గతంలో 2014 లో గణేష్ అనే వ్యక్తి నిర్మాణంలో ఉన్న వంతెన దాటుతూ మద్యం మత్తులో నాలాలో పడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మద్యం దుకాణము యజమాని శివకుమార్ కు నోటీసులు జారీ చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఎటువంటి వ్యాపారం చేయాలన్న బోర్డు అనుమతి తప్పనిసరి అంటూ కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ వెల్లడించారు.






## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కొత్తపల్లి శివకుమార్
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సూర్యాపేట జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట, విశాలభారతి:** గత ఐదు రోజుల నుండి తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక విక్రమ్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ చౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత ఐదు రోజుల నుండి రాష్ట్రంలో తెగని వర్షాలు కురిసి ప్రజలు అనేక అవస్థలకు గురయ్యారని, ముఖ్యంగా రెండు రోజులు ఇంటిలో నుంచి బయటికి రాకుండా వర్షం ఉధృతంగా కురిసింది దీని ప్రభావంతో అనేక వేల ఎకరాల్లో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకున్నది కావున ప్రభుత్వ తరపున అధికారులతో సర్వే చేయించి పంట నష్టాన్ని తెలుసుకొని ఎకరానికి 50వేల రూపాయలు పంట నష్టపరిహారం కట్టించాలని అదేవిధంగా కళ్ళల్లో ఉన్న వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మట్టపల్లి అంజన్న పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, పద్మక్క లు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడమే లక్ష్యం - గ్రీన్ గ్రో డైరెక్టర్

**చిట్యాల, విశాలభారతి:** విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గ్రీన్ గ్రో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి అన్నారు.చిట్యాల పట్టణంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ లో భాగంగా విద్యార్థులు తాము తయారుచేసిన విద్యా వైజ్ఞానిక వస్తువులను, యోగాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కాన్ఫరెన్స్ ల ద్వారా విద్యార్థులకు విద్యను ప్రయోగాత్మకంగా నేర్చుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోని తమ లో ఉన్న నైపుణ్యాలను వ్యక్తపరచడానికి ఎంతో ఉపయోగపడతాయని పిల్లలకు వ్యక్తిగతంగా స్వతహా విద్యను ఎలా నేర్చుకోవాలో తెలియజేస్తాయని అన్నారు. విద్యార్థులకి ఇలాంటి కార్యక్రమాలతో స్ఫూర్తినింపి ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల ఏ ఓ పోల గోవర్ధన్, స్కూల్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్


**చిట్యాల,విశాలభారతి:**చిట్యాల మున్సిపాలిటీ పరిధి లోని 3వ, 12వ వార్డులలోని సీసీ రోడ్డు, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రెముడాల లింగ స్వామి, నాయకులు జిట్టా చంద్రకాంత్, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి,శీల రాజయ్య, గంటా శ్రీనివాస్ రెడ్డి, కుమ్మిడాల నర్సిరెడ్డి, ఎడ్ల సతీష్, జడల ఎల్లయ్య,గాలి యాదగిరి, నూనె శ్రీను, సామ రామకృష్ణారెడ్డి,రేము డాల యాదయ్య, కేమ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సింగరేణి సంస్థను బలహీన సంస్థగా మార్చారు

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**మందమర్రి టౌన్, విశాల భారతి:**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు ఇరవై ఏడు వేల కోట్ల రూపాయల బకాయి చేశారని, సిరుల సింగరేణి సంస్థను బలహీన సంస్థగా చేసి, రాష్ట్రంలో రాక్షస పాలన చేశారని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలుపొందాక వివేక్ వెంకటస్వామి మొదటిసారి మందమర్రికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అపూర్వ ఘన స్వాగతం పలికారు. మొదటగా సాయి బాబా ఆలయం ముందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐఎన్టియూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీపై, వికలాంగులకు ఉద్యోగం కల్పించే ఫైల్ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం చేశారని తెలిపారు. నియామకాల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సింగరేణిలో మునుపటి జీవో ప్రకారం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను వివేక్ కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, యాదవ సంఘం అధ్యక్షులు బండి సదానందం, నాయకులు దుర్గం నరేష్, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, రాయబారపు కిరణ్, జావిద్, పాషా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి, విశాల భారతి:** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్ లో చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామానికి చెందిన గునుకుల పుష్పలతభాస్కర్ రెడ్డిల కుమారుడు సంతోష్ రెడ్డిస్వాతి రెడ్డిల వివాహ వేడుక, రామంచ గ్రామంలో ఎల్దండి మమతగణపతి ల కుమార్తె సోనీసుమన్ ల వివాహ వేడుకలకు చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికీ శుభాకాంక్షలు తెలిపి వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగాలని దీవించారు. ఆయన వెంట డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి, రామంచ గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు చెల్పూరి విష్ణుమ చారి, పేరాల రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట్ మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం పల్లుట్టలో అయ్యప్ప పడిపూజ శ్రీ శ్రీ చక్రవర్తుల పురుషోత్తమ చార్యులు ఆధ్వర్యంలో మద మల్లేష్ V6 విలేఖరి 18వ సారి రూషితుల్య పడిపూజ చేశారు. ఆర్కెస్ట్రా బృందంచే భక్తి గీతాలు అలరించాయి. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామిలకు అభిషేకాలు చేశారు. ఈ పడిపూజలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలకు విలువనిచ్చే ప్రభుత్వం కావాలి

- జాకట శ్రీనివాస్
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద సామాన్య ప్రజల ప్రభుత్వం కావాలి
- సామాన్య ప్రజల సంక్షేమమే రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ లక్ష్యం



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ పట్టణంలోని రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జాకట శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నూతన ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, పేద ప్రజల ప్రభుత్వం, సామాన్య ప్రజల ప్రభుత్వం కావాలని రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ తరపున ఆశిస్తున్నానని అన్నారు. పేద ప్రజలు, సామాన్య ప్రజలు, రెక్క ఆడుతే గాని డొక్కాడని ప్రజలు వారి అవసరాలను అక్కర్లను ప్రతిపక్షాల ద్వారానే అధికార పక్షానికి తెలియజేస్తారని విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తే మన తెలంగాణ సమాజం బాగుపడుతుందని జాకట శ్రీనివాస్ తెలియజేశారు. రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ ద్వారా మేము కూడా సామాన్య ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి మా దృష్టికి వచ్చిన ప్రతిసమస్యను తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటామన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు పథకాలు మన సామాన్య ప్రజలకు అందేలా రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ కార్యచరణ ఉంటుందని జాకట శ్రీనివాస్ తెలియజేశారు. రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ లక్ష్యం సామాన్య ప్రజల సంక్షేమమని మరోసారి జాకట శ్రీనివాస్ గుర్తు చేశారు.



## నిరంకుశ పరిపాలనకు అంతం పలికారు

**నారాయణఖేడ్, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రంలో నియంత, నిరంకుశ పరిపాలనకు ప్రజలు అంతం పలికారని, ప్రజాస్వామ్య పరిపాలన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను విడుదల వారీగా అమలు చేస్తామని, ఇందులో భాగంగా రెండు గ్యారెంటీలను తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ చౌహన్,బోజి రెడ్డిలు, దారం శంకర్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ కమాన్ వద్ద ఉన్న తన తండ్రి పటోళ్ల కిష్టారెడ్డి ఘాట్ వద్ద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

**చిగురుమామిడి, విశాల భారతి:**ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వాషింగ్ టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు లక్షా నాలుగు వేల రూపాయల విలువ గల ఫ్రిడ్జ్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డితో కలిసి,సంస్థ నిర్వాహకుడు పన్యాల రాజశేఖర్ రెడ్డి ఫ్రిడ్జ్ ను పాఠశాల బృందానికి, విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే ప్రయత్నంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని వారి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,ప్రధానోపాధ్యాయులు దోమ లింగారెడ్డి, రిటైర్డ్ టీచర్ పన్యాల భూపతిరెడ్డి, పన్యాల మహేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్మికుల పక్షాన పోరాడుతున్న సంఘాన్ని గెలిపించండి

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ఎల్లప్పుడూ సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ఏఐటీయూసీని గెలిపించాలని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి సెక్రెటరీ శైలేంద్ర సత్యనారాయణ కార్మికులను కోరారు. శుక్రవారం కేకే ఓసి అవరణలో గని కార్మికులను ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ కలిసి కేకే ఓసి లోని పలు సమస్యలపై కార్మికులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు హెచ్ఆర్ఏ, క్వార్టర్స్, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్, పలు సమస్యల పై పోరాటం చేసి సాధిస్తామని కార్మికులకు బరోసా కల్పించారు. ఈ నెల 27 న జరిగే యూనియన్ ఎలక్షన్ లలో ఏఐటీయూసీ చుక్క గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కేకే ఓసి కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి పిట్ కమిటీ సభ్యులు మర్రి కుమార స్వామి, రాజేష్ యాదవ్, గోపతి సత్యనారాయణ, సోప్పరి మల్లేష్, సుదర్శన్, రాంచందర్, తోట శ్రీనివాస్, రాజేశం, వెంకటేశ్వర్లు, నర్సయ్య, సురేష్ తధితరులు పాల్గొన్నారు.





## పని స్థలాల్లో లైంగిక వేధింపుల నివారణ

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మహిళా ఉద్యోగులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా సంతోషకరమైన వాతావరణంలో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ2023 కార్యక్రమంలో ఇన్చార్జి జీఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఎస్. శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ మెంబర్స్ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్ ఆక్ట్2013పై మహిళా ఉద్యోగినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇన్చార్జి జనరల్ మేనేజర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఎస్. శ్యాంసుందర్ లు పాల్గొని మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురైనట్టయితే సంబంధిత ఇంటర్నల్ కమిటీ మెంబర్లకి ఫిర్యాదు చేయాలని, ఇట్టి సమస్యల పరిష్కారానికి ఈ కమిటీని నిర్ణయించామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం మైత్రేయ బందు, ఇంటర్నల్ కమిటీ మెంబర్స్ డివై సీఎంవో ఉష, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయిని అనుపమ, కార్యాలయ సూపరింటెండెంట్ అనంతలక్ష్మి, జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**మందమర్రి టౌన్, విశాల భారతి:**మందమర్రి మండలం ఊరు, మందమర్రి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఊరు మందమర్రి గ్రామంలోని హనుమాన్ దేవాలయం, అంబేద్కర్ విగ్రహం సమీపంలో సుమారు 25 నుంచి 30 ఏళ్ల వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి శవమై కనిపించాడనీ తెలిపారు. స్థానికులు పోలీసులకు తెలుపడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిని వేషధారణను బట్టి యాచకుడిగా ఆకలికి తాళలేక, చలి తీవ్రతతో అనారోగ్యంతో మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఇతనికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.




## లిచి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించని యూనియన్ లను ఓడించండి

**- సిఐటియు నాయకులు**

**మందమర్రి టౌన్, విశాల భారతి:**శుక్రవారం కాసిపేట 2 గనిపై ఫిట్ సెక్రటరీ బుద్దే సురేష్ అధ్యక్షతన జరిగిన ద్వార సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ ఏరియాలో రెండు యూనియన్లు గెలిచి ఉండి కనీసం స్ట్రక్చర్ సమావేశాల నిర్వహణ కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేకుండా పైరవీలపై దృష్టి పెట్టిన టీబీజీకేఎస్, ఏఐటియుసి సంఘాలను ఓడించి పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు తీసుకెళ్తూ పోరాడుతున్న సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. గని స్థాయిలో జరిగే మైన్స్, సేఫ్టీ కమిటీలతో మాట్లాడి కార్మికులకు సమయానికి ఇవ్వాల్సిన టూల్స్, బూట్లు, గరం కోట్లు లాంటివి యాజమాన్యంచే ఇప్పించనప్పుడు ఏరియాలో గెలిచి ఏం లాభం అని ప్రశ్నించారు. కావున అన్ని సంఘాలను కదిలిస్తూ, కలుపుకొని పనిచేసే సిఐటియును ఉదయించే సూర్యుని గుర్తును ఈసారి గెలిపించి కార్మికుల పలు పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సిఐటియు ఏరియాలో చేస్తున్న పోరాటంలో తాము సైతం భాగస్వామ్యం అవుతామని సురేష్, శ్రీకాంత్, రమేష్ తో పాటు అర్జున్ జీవి రాజేశ్వర్, రాజశేఖర్ కార్మికులు స్వచ్ఛందంగా సిఐటియు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, నాగవెల్లి శ్రీధర్ గని కార్మికులు పాల్గొన్నారు.

## 11వ వేతన ఒప్పందం పలు పెండింగ్ సర్క్యులర్లు విడుదల

**మందమర్రి టౌన్, విశాల భారతి:** 11వ వేతన ఒప్పందంతో పాటు పలు పెండింగ్ సర్క్యులర్లను కోలిండియా యాజమాన్యం విడుదల చేసింది. 11వ వేతనంకు సంబంధించిన కార్మికులకు రావాల్సిన అలవెన్స్ లపై గతనెల స్టాండర్డ్ డైజేషన్ సమావేశంలో జాతీయ సంఘాలతో డిమాండ్ చేసిన విధంగా శుక్రవారం కోలిండియా యాజమాన్యం తన అనుబంధ కంపెనీలతోపాటు సింగరేణి యాజమాన్యానికి కూడా సర్కులర్లను పంపింది. ఇందులో ముఖ్యంగా కార్మికులకు చెల్లించాల్సిన ఎల్ టి సి, ఎల్ ఎల్ టి సి లను పెంచుతూ కొత్తగా 11వ వేతన ఒప్పందంలో అగ్రిమెంట్ చేసుకున్న పితృత్వ లీవులు, స్టడీ లీవ్ లపై సర్కులర్లతో పాటు జీతం లీవులను 11వ వేతన ఒప్పందం ప్రకారం పెంచినట్లుగా 150 రోజులకు నిలువ ఉంచుకునే విధంగా సర్కులర్లను జారీ చేసింది. వీటి ఆధారంగా సింగరేణి యాజమాన్యం మళ్లీ ఆయా ఏరియాలకు సర్కులర్లను జారీ చేయాల్సి ఉంటుంది.



## లాసెట్ రెండో విడుత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**లాసెట్ రెండో విడుత కౌన్సెలింగ్ షెడ్యూల్ను శుక్రవారం అధికారులు విడుదల చేశారు. ఈ నెల 11 నుంచి 13 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. వెబ్ ఆప్షన్లకు అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను 14వ తేదీన విడుదల చేయనున్నారు. 14 నుంచి 16వ తేదీ వరకు వెబ్ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. 16న వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 19వ తేదీన సీట్ అలాట్మెంట్ జాబితాను విడుదల చేయనున్నారు. సీటు పొందిన కాలేజీలో విద్యార్థులు 20 నుంచి 23వ తేదీ లోపు రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

## ఉద్యమకారులకు గుడ్ న్యూస్

- ఉద్యమంలో పెట్టిన కేసులన్నీ ఎత్తివేత
- వివరాలు ఇవ్వాలని అడిషనల్డీజీపీ ఆదేశాలు

**విశాల భారతి, స్టేట్బ్యూరో:** ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ హయాంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2009 డిసెంబర్ 09 నుంచి 2014 జూన్ 2 వరకు ఉద్యమకారులపై నమోదైన అన్ని కేసుల వివరాలు ఇవ్వాలని జిల్లా ఎస్పీలను అడిషనల్ డీజీపీ (సీఐడీ) శుక్రవారం ఆదేశించారు. ఇప్పటికే తొలి కేబినెట్ భేటీలో హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తాజాగా ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరించి, కేసులన్నీ ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
5
శనివారం,
09.12. 2023
హైదరాబాద్



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు హార్థిక శుభాకాంక్షలు

**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం మండలానికి చెందిన న్యాయవాది వేముల అందీప్ కుమార్ తో పాటు తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించిన వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని వేముల వీరేశంతోనే నకిరేకల్ నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసించి అత్యధిక మెజార్టీతో గెలిపించారని నకిరేకల్ నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం లో ధర్మానికి ప్రజలు పట్టడం కట్టారని తుంగతుర్తి నియోజకవర్గ మందుల సామేలు నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్, తీగల నాగరాజు కట్లకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విక్షిత్ భారత్ సంకల్పయాత్ర

**ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**

**భద్రాచలం, విశాల భారతి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ, పురుషోత్తపట్నం, గ్రామపంచాయతీలలో, వీక్షిత్ భారత సంకల్ప యాత్ర ప్రోగ్రాంకు, సర్పంచుల అధ్యక్షతన జరిగిన ప్రోగ్రాం కు గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ ఈడి స్క్రీన్ ద్వారా రెండు గ్రామ పంచాయతీలోని ప్రజలకు, ఆంధ్రప్రదేశ్లో,కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను చూపడం జరిగింది. కార్యక్రమంలోకార గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, వైఎస్ఆర్ సీపీ నాయకులు దామెర్ల రేవతి, బారెడ్డి నరేందర్ రెడ్డి, నెల్లిపాక పీహెచ్సీ డాక్టర్ ప్రత్యూష్, మెడికల్ సిబ్బంది, పంచాయతీ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ నాగేశ్వరావు, సచివాలయ స్టాప్, వాలంటీర్ వ్యవస్థ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**ఇల్లందు, విశాల భారతి:** న్యూడెమోక్రసీగత నాలుగు రోజులుగా కురుస్తున్న మీచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కౌలుదారులకి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ ది.91223న మండల కేంద్రాలలో వినతి పత్రాలు, ధర్నాలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పిలుపునిచ్చారు.ఈ తుఫాను వలన రాత్రింబవళ్లు కష్టపడి, అధిక వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టిన పంటలు తుఫానుతో నేలమట్టం కావడంతో రైతులందరూ కన్నీటి పర్వతం అవుతున్నారు. "దేశానికీ రైతే రాజని, రైతే వెన్నుముక అని ప్రగల్బాల్ పలికే ప్రభుత్వాలు ఇప్పటివరకు కనీసం వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే కూడా చేయలేదని వారన్నారు. మీచౌంగ్ తుఫాను వలన పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న కూరగాయల పంటలు వేలాది ఎకరాలు నేలమట్టం అయ్యాయని, పనికిరాకుండా అయిపోయాయని రైతు చేసిన కష్టం బూడిదలో పోసిన పన్నీరైందని అన్నారు. మరోపక్క వేల రూపాయలు పెట్టి పంట పొలాలను కౌలుకు తీసుకుంటే ఈ తుఫాను కారణంగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారన్నారు. కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని, పంట నష్టపోయిన రైతుకు ఎకరంకు వరి మొక్కజొన్నకు 25000, పత్తికి 30,000 మిర్చికి 50,000 నష్టపరిహారంగా చెల్లించాలని, కూరగాయలకు ఏకరంకు 10,000 తక్షణమే అధికారులతో సర్వేలు చేయించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని నూతన ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసారు. రేపు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఇల్లందులో ప్రదర్శన ఉంటుందని అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, అరుణోదయ రాష్ట్ర నాయకులు జోగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ విశాలభారతి:** నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన బత్తుల లక్ష్మారెడ్డిని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని 8వ వార్డు ప్రకాశ్ నగర్ కాంగ్రెస్ లీడర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన రాచకొండ సిపి

**భువనగిరి, విశాలభారతి:** తెలంగాణ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


# వరల్డ్ కప్ ఫైనల్ పిచ్ కి యావరేజ్ రేటింగ్




గత నెలలో వరల్డ్ కప్ టోర్నీ ఫైనల్లో టీమిండియా అనూహ్య ఓటమితో యావత్ భారతావని ఆశ్చర్యానికి గురైంది.. అప్పటి వరకు అన్ని మ్యాచుల్లో విజయం సాధిస్తూ ఫుల్ ఫామ్ లో ఉన్న రోహిత్ సేన.. ఫైనల్ మ్యాచ్ లో కెప్టెన్ వ్యూహాలు ఫలించకపోవడంతో పాటు పిచ్ కూడా సహకరించలేదు. దీంతో ఇలాంటి పిచ్ తయారు చేస్తారా? అంటూ అహ్మదాబాద్ స్టేడియం పిచ్ క్యూరేటర్ పై పలువురు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. తాజాగా ఐసీసీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. నవంబర్ 19న నరేంద్ర మోడీ స్టేడియంలో ఆస్ట్రేలియా, భారత్ తలపడిన పిచ్ సాధారణంగా (యావరేజ్ రేటింగ్) ఉందని ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. ఆశ్చర్యంగా ఔట్ ఫీల్డ్ మాత్రం చాలా బాగుందంటూ ఐసీసీ పేర్కొంది. అంతేకాదు రెండో సెమీఫైనల్‌కు వేదికైన ఈడెన్ గార్డెన్స్ పిచ్ కూడా యావరేజ్ గానే ఉందని తెలిపింది. సొంత గడ్డపై 12 ఏండ్ల తర్వాత జరిగిన వరల్డ్ కప్‌లో టీమిండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగింది. లీగ్ దశలో ఓటమన్నదే ఎరుగని రోహిత్ సేన.. సెమీస్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో టీమిండియా వరల్డ్ కప్ గెలవడం ఖాయమమని కోట్లాదిమంది అభిమానులు అనుకున్నారు. కానీ, ఫైనల్లో ఆసీస్ జోరు ముందు టీమిండియా నిలువలేకపోయింది. పాట్ కమిన్స్ నేతృత్వంలోని పేస్ దళం విజృంభించడంతో టీమిండియా.. 240 పరుగులకే పరిమితమైంది. లక్ష్య ఛేదనలో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ శతకంతో చెలరేగడంతో ఆస్ట్రేలియా ఆరోసారి వన్డే వరల్డ్ కప్‌ను ఎగరేసుకుపోయింది. అయితే ముంబయిలోని వాంఖడే వేదికగా జరిగిన భారత్‌న్యూజిలాండ్ సెమీస్ పిచ్ కు ఐసీసీ 'గుడ్' రేటింగ్ పాయింట్లు ఇచ్చింది. ఆఖరి నిమిషంలో పిచ్ మార్చారని ఈ మ్యాచ్ గురించి విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. పరుగుల వరద పారిన ఈ పిచ్ కు మాత్రం ఐసీసీ మంచి పిచ్ గా అభివర్ణించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 397 పరుగులు చేయగా, న్యూజిలాండ్ ఛేదనలో 327 పరుగులకు ఆలౌటైంది. ప్రపంచకప్ లో టీమిండియా ఆడిన 11 మ్యాచ్ ల్లో మొత్తం 5 పిచ్ లకు ఐసీసీ యావరేజ్ రేటింగ్ ఇచ్చింది.

## దేశంలోని తొలి బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ వావ్ ఎంత బాగుందో !

**విశాలభారతి, హైదరాబాద్ :**



అహ్మదాబాద్‌లోని బుల్లెట్ రైలు రైల్వే స్టేషన్ అత్యాధునిక పద్ధతిలో నిర్మించబడింది. దీనిని చూస్తే ఇది నిజంగా రైల్వేస్టేషనా అని సందేహం వస్తుంది. ఎందుకంటే అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉండే అన్ని సౌకర్యాలు ఇందులో ఏర్పాటు చేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆ రైల్వే స్టేషన్ దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అహ్మదాబాద్‌ముంబై మధ్య నిర్మిస్తున్న హైస్పీడ్ రైలు కారిడార్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రైలు మార్గం 508 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇందులో 26 కిలోమీటర్ల సొరంగాలు ఉన్నాయి. 10 కిలోమీటర్ల మేర వంతెనలు, 7 కిలోమీటర్ల మేర కట్టడాలు ఉన్నాయి. బుల్లెట్ రైల్వే స్టేషన్ విషయానికి వస్తే, దీనిని 1.33 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. హబ్ భవనంలో కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, ప్రయాణికుల కోసం రిటైల్ అవుట్‌లెట్‌లతో కూడిన జంట నిర్మాణాలు ఉన్నాయి. ఆ రైల్వే స్టేషన్ వీడియో ఆకట్టుకుంది. అది చూసిన వారంతా ఆశ్చర్యపోతున్నారు.

## చంద్రబాబు నాయుడు నోరు అదుపులో పెట్టుకోవాలి

**విశాలభారతి, హైదరాబాద్ :**




తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తన పరిధి దాటి మాట్లాడుతున్నాని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వై. సతీష్ రెడ్డి మండిపడ్డారు. పార్టీపై, తమ ప్రభుత్వంపై అవాకులు చివాకులు పేలడం సరికాదన్నారు. తెలంగాణలో ఇన్నేళ్లు ప్రజాస్వామిక పాలన కొనసాగింది కాబట్టి, గతంలో చంద్రబాబు పాలన కంటే.. కేవలం గత పదేళ్లలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలే కాదు స్వయంగా చంద్రబాబు నాయుడు కూడా ఒప్పుకున్నారన్నారు. అలాంటి ప్రజా ప్రభుత్వంపై ఇప్పుడు విమర్శలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో తన రా జకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు పరోక్షంగా హైదరాబాదులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజలను ఎంత రెచ్చగొట్టాలని ప్రయత్నించినా వారు విజ్ఞతతో ఓటు వేశారన్నారు. అభివృద్ధికి సంక్షేమానికి పట్టం కట్టారన్నారు. కానీ చంద్రబాబు ఆ విషయం మర్చిపోయి కేసీఆర్‌ను అహంకారి అని మాట్లాడటం బట్టి చూస్తే అసలు అహంకారి ఎవరో తెలిసిపోతోందన్నారు. ఈ లెక్కన చంద్రబాబు ఓడిన ప్రతీ ఎన్నికలో అహంకారం వల్లే ఓడిపోయారా ? అని ప్రశ్నించారు. ఇంత రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఇప్పుడు మతిభ్రమించినట్టు మాట్లాడుతున్నారన్నారు. దీన్ని బట్టి ఆయన రాజకీయ పరిణితి ఏంటో బోధపడుతోందన్నారు.చంద్రబాబు అరెస్టు అయినప్పుడు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు చాలామంది సానుభూతి ప్రకటించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. కానీ ఇలా అహంకారపూరిత మాటలు మాట్లాడలేదని, కేవలం ఐటీ పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో సంస్థలకు ఇబ్బంది కాకూడదని ఆందోళనలు మరోచోట చేసుకోవాలని చెప్పారన్నారు. కానీ నిరసన తెలిపే హక్కు లేదని ఎక్కడా ఏకపక్షంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించలేదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు కేవలం రాబోయే ఎన్నికల్లో లబ్ధి కోసం తెలంగాణను అభివృద్ధి చేసిన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇవి మానుకుంటే మంచిదని, లేకపోతే అహంకారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత చలి ప్రదేశం మైనస్ 50 డిగ్రీల చలి

**విశాలభారతి, హైదరాబాద్ :**



స్నో స్నో అని సరదా పడతాం గాని.. మోతాదుకు మించి ఉంటే మాత్రం ఎన్ని అవస్థలు పడతారో. చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో చూపించడానికి ఓ సాహసం చేశాడు ఓ వ్యక్తి. ఆ వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వ్యక్తి కనురెప్పలు, మొహం అంతా ఫుల్‌గా మంచుతో నిండిపోయింది. దాంతో అతను సరిగ్గా మాట్లాడలేకపోతున్నాడు. రష్యా, అమెరికాలో చలికాలం భారత్ కంటే చాలా రెట్లు ఎక్కువ. ఇందులో ఒక వ్యక్తి నోరు, చెవులు, ముక్కు చలితో గడ్డకట్టిపోవటం కనిపించింది. అతని చెవులు, కనురెప్పలు పూర్తిగా మంచుగడ్డలా మారిన దృశ్యం భయానకంగా ఉంది. రష్యాలో ఆల్ మోస్ట్ మైనస్ డిగ్రీల చలిలో ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారని తెలిపారు.ఈ వీడియో రష్యాలోని యాకుట్స్క్ నగరానికి చెందినది. ఇక్కడ ఉష్ణోగ్రత 50 డిగ్రీలకు చేరుకుందని సమాచారం. చలి కారణంగా ఇక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. పూర్తి ప్రిపరేషన్ లేకుండా ఎవరూ బయటకు వెళ్లడం లేదు. ఇంటి నుంచి కాలు బయటపెట్టాలంటే జనం గజగజలాడుతున్నారు. అక్కడి వాతావరణానికి లైవ్‌లో చూపించడానికి ఈ వీడియో తీశారట. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. నెటిజన్లు ఆ వీడియో చూసి చాలా దారుణంగా ఉందంటూ కామెంట్లు చేస్తున్నారు.






## వరద నీటిలో మునిగిపోయిన రజినీ కాంత్ ఇల్లు

విశాలభారతి, హైదరాబాద్ : మిచాంగ్ తుఫాను తమిళనాడు, పరిసర ప్రాంతాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. ప్రజల ఇండ్లు నీటమునిగి పరిస్థితి అధ్వానంగా మారింది. సూపర్ స్టార్ రజనీకాంత్ ఇల్లు కూడా దీని బారిన పడింది. చెన్నైలోని ఓ పోష్ ఏరియాలో ఉన్న రజనీకాంత్ ఇల్లు జలమయమైంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సమయంలో రజినీ కాంత్ తన ఇంట్లో లేరు. ఆయన కుటుంబం కూడా వేరే ప్రాంతానికి మారింది. రజనీకాంత్ ఇంట్లో నీరు నిండిన వీడియోను ఒక అభిమాని చిత్రీకరించి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిని చూసిన ప్రతి ఒక్కరూ విచారం వ్యక్తం చేస్తున్నారు. వరదల మధ్య తలైవా కూడా ఈ గడ్డు పరిస్థితిలో చిక్కుకోవడంపై అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.రిపోర్టుల ప్రకారం రజనీకాంత్ ప్రస్తుతం చెన్నైకి దూరంగా ఉన్నారు. అతను ప్రస్తుతం తిరునెల్వేలిలో ఉన్నాడు. అక్కడ అతను కొత్త చిత్రం తలైవర్ 170 షూటింగ్లో ఉన్నాడు. టీజే జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల అమీర్ ఖాన్, విష్ణు విశాల్ కూడా చెన్నై వరదల్లో చిక్కుకున్నారు. విష్ణు విశాల్ కొన్ని చిత్రాలను పంచుకున్నారు. అందులో అతను, అమీర్ రెస్క్యూ బోట్‌లో కనిపించారు. విష్ణు విశాల్ భార్య, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుత్తా కూడా అక్కడే ఉన్నారు. విష్ణు విశాల్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెస్క్యూ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కొద్దిరోజుల క్రితమే కార్తీ, సూర్య చెన్నై వరదల కారణంగా 10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. రజనీకాంత్‌తో పాటు చెన్నై వరదల వల్ల నష్టపోయిన ఇతర తారల్లో నమిత, వినోదిని వైద్యనాథన్, అదితి బాలన్, శంతను, ఆత్మిక ఉన్నారు. ప్రస్తుతం వర్షం ఆగిపోయినా చాలా చోట్ల నీరు చేరడంతో పరిస్థితి విషమించింది.



## నకిలీ టోల్‌ప్లాజా పెట్టి రూ.75 కోట్లు వసూలు

విశాలభారతి, హైదరాబాద్ : జాతీయ రహదారి పై అనధికార టోల్ ప్లాజా నడుపుతున్న ఘటన గుజరాత్‌లో వెలుగు చూసింది. సుమారు ఏడాది కాలంగా నిర్వహిస్తున్న నకిలీ టోల్ ప్లాజా ద్వారా నిందితులు రూ.75 కోట్లకు పైగా వసూలు చేశారు. వాఘూసియా టోల్ ప్లాజా మోర్బి జిల్లాలోని బమన్‌బోర్, కచ్ హైవేపై మోర్బివాంకనేర్ గ్రామాల మధ్య ఉంది. ఈ టోల్ ప్లాజా తగులకుండా ఉండేందుకు నిందితులు అక్కడి సిరామిక్ ఫ్యాక్టరీ వద్ద రోడ్డును మళ్లించి కొత్త రోడ్డు వేశారు. ఇక్కడే నకిలీ టోల్ ప్లాజా ఏర్పాటు చేశారు. ఈ టోల్ పక్కనే టైల్స్ ఫ్యాక్టరీ ఉంది. ఈ ఫ్యాక్టరీ మూతపడింది. ఫ్యాక్టరీ యజమానితో పాటు మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనాల నుంచి డబ్బులు తీసుకుని బైపాస్ ద్వారా బయటకు పంపేవారు. తాత్కాలికంగా టోల్ ప్లాజా ఏర్పాటు చేసి వాహనదారుల దగ్గర నుంచి బలవంతంగా వసూలు చేసేవారు. అలాగే ప్రభుత్వ టోల్ కంటే తక్కువ వసూలు చేసేవారు.

## రెవెన్యూ విలేజ్గా జయశంకర్ స్వగ్రామం !

**విశాలభారతి, హైదరాబాద్ :**

వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రాథమిక ప్రకటన జీ.ఓ. నెంబర్ 405ను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ప్రస్తుతం అక్కంపేట పెద్దాపూర్ గ్రామంలో భాగంగా ఉంది. కాగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామంబిలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద గల స్మృతి వనం సుందరీకరణ, అభివృద్ధికి ఒక ఎకరం భూమి కేటాయింపునకు సంబంధించిన జిఓను ప్రభుత్వం జారీ చేసింది. అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక కలెక్టర్‌ను ఆదేశించారు.